PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 06-11-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :61 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## హైదరాబాద్ భవిష్యత్ కోసం బీజేపీకి ఓటెయ్యండి

### వెంగళరావునగర్ రోడ్‌షోలో కిషన్‌రెడ్డి

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మజ్లిస్‌తో చేతులు కలిపాయని విమర్శ
- మతరాజకీయాలు నగరానికి హానికరమని వ్యాఖ్యానన
- హిందువులు ఐక్యతగా నిలవాలని పిలుపు
- అభివృద్ధికి బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థన



హైదరాబాద్, నవంబర్ 5, 2025 జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు కేవలం ఒక నియోజకవర్గానికే కాకుండా, హైదరాబాద్ రక్షణకు సంబంధించిన పోరాటమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి వెంగళరావునగర్ ప్రాంతంలో జరిగిన రోడ్‌షోలో ఆయన పాల్గొని ఓపెన్‌టాప్ వాహనంపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారాన్ని మజ్లిస్ మద్దతుతో కొనసాగించిందని, ఇప్పుడు కాంగ్రెస్ అదే దారిలో నడుస్తోందని ఆయన ఆరోపించారు. "హైదరాబాద్‌లో మంత్రి పదవి

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్, బీజేపీ మధ్య

# చీకటి ఒప్పందం

- కాళేశ్వరం దర్యాప్తుపై కేంద్రాన్ని నిలదీసిన రేవంత్
- ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ అరెస్టు కోరిన సీఎం
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య గోప్య ఒప్పందం ఉందని ఆరోపణ
- బీఆర్ఎస్ ఓటు కమలానికి మద్దతే అని వ్యాఖ్య
- మహిళా సెంటిమెంట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శ
- జూబ్లీహిల్స్ పేదలకు ఇళ్ల హామీ ఇచ్చిన రేవంత్



హైదరాబాద్, నవంబర్ 5, 2025 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో ఈ నెల 11లోపు సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. ఫార్ములా-ఈ రేస్ దర్యాప్తులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వాలి" అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కాళేశ్వరం, ఫార్ములా-ఈ వ్యవహారాల్లో బీజేపీ కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో షేక్‌పేట్, రహమత్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతూ, "బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం స్పష్టంగా కనిపిస్తోంది. సీబీఐకి కేసు అప్పగించినా మూడు నెలలైనా ఎఫ్ఐఆర్ రాలేదు. అనుమతి కోరినా ఫలితం లేదు" అన్నారు. "బీఆర్ఎస్‌కు ఓటు వేయడం అంటే కమలానికి మద్దతు ఇవ్వడమే. కారు ఢిల్లీ చేరగానే కమలంగా

(మిగతా 2వ పేజీలో)



## ఇది పాలనా? లేక దౌర్జన్య శాసనా?: కేటీఆర్

- జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శ
- విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టిందని ఆరోపణ
- ఉద్యోగులు, పెన్షనర్లపై ఆంక్షలు ప్రజా వ్యతిరేకమని వ్యాఖ్య
- కేసీఆర్ పాలనలో నగరం అభివృద్ధిని గుర్తుచేసిన కేటీఆర్
- కాంగ్రెస్ వాగ్దానాలన్నీ మోసం చేశాయన్న ఆరోపణ

హైదరాబాద్, నవంబర్ 5, 2025 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను ఉద్దేశించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. సోమాజిగూడలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, "వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

## రియల్ ఎస్టేట్ దాహమే చేవెళ్ల దుర్ఘటనకు కారణం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

- చేవెళ్ల బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ విమర్శ
- 2016లో బీజాపూర్ రహదారి ప్రాజెక్టు నిలిచిపోయిందని గుర్తుచేత
- నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందని వ్యాఖ్య
- గడ్డం రంజిత్ రెడ్డి కంపెనీల కోసం మార్పులు చేశారని ఆరోపణ
- ప్రజల ప్రాణాలను రాజకీయ లాభాలకోసం తాకట్టు పెట్టారని విమర్శ



## అజారుద్దీన్‌కి రెండు కీలక శాఖలు

- మైనార్టీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ బాధ్యతలు అప్పగింపు
- అక్టోబర్ 31న రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్
- మంత్రివర్గంలో సమతుల్యత సాధించే క్రమంలో ప్రభుత్వం నిర్ణయం





## హైదరాబాద్‌లో కొత్త విదేశీ పెట్టుబడి కేంద్రం

- జర్మనీకి చెందిన డోయిచ్ బోర్స్ సంస్థ విస్తరణలో భాగంగా కొత్త కేంద్రం
- వచ్చే రెండేళ్లలో వెయ్యికి పైగా ఉద్యోగాల సృష్టి అవకాశం
- జర్మన్ కాన్సుల్ జనరల్ బృందం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసింది
- పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తామని హామీ
- విద్యార్థుల కోసం జర్మన్ భాషా శిక్షణ ప్రతిపాదన
- ఐటీ, ఫార్మా రంగాల్లో కొత్త అవకాశాలపై చర్చ

హైదరాబాద్, నవంబర్ 5, 2025: జర్మనీకి చెందిన ప్రముఖ ఆర్థిక సంస్థ డోయిచ్ బోర్స హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో నగరంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని సంస్థ ప్రకటించింది. కొత్త కేంద్రం ద్వారా వచ్చే రెండు సంవత్సరాల్లో సుమారు వెయ్యి మందికి

(మిగతా 2వ పేజీలో)



## రేపటి నుండి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్

- నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ
- ఇరువైపుల వాదనలు విననున్న స్పీకర్
- ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ

బీఆర్ఎస్ దాఖలు చేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి రెండో దశ విచారణను నిర్వహించనున్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో

(మిగతా 2వ పేజీలో)


## ఎన్డీయే గెలుపు ఖాయం

- బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం తప్పదని ప్రధాని మోదీ వ్యాఖ్య
- రికార్డు స్థాయి మెజారిటీతో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని విశ్వాసం
- రాహుల్, తేజస్వీపై ప్రధానమంత్రి వ్యంగ్య వ్యాఖ్యలు
- మహిళా కార్యకర్తలతో వర్చువల్ సమావేశం నిర్వహించిన మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పటికే రికార్డు స్థాయి మెజారిటీతో తీర్పు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. మంగళవారం ఆయన బిహార్ బీజేపీ మహిళా కార్యకర్తలతో నమో యాప్ ద్వారా వర్చువల్‌గా

(మిగతా 2వ పేజీలో)



## హిందూజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ హిందూజా కన్నుమూత

85 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గోపీచంద్ తుదిశ్వాస



## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు.. ::: ఆరుగురి మృతి!


# హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ హిందూజా లండన్‌లో కన్నుమూత

**85 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గోపీచంద్ తుదిశ్వాస**

**బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా గుర్తింపు**

**వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచ స్థాయికి చేర్చడంలో కీలక పాత్ర**

**గతంలో కుటుంబంలో ఆస్తుల వివాదం కోర్టుకెక్కిన వైనం**



ప్రముఖ పారిశ్రామికవేత్త, హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ హిందూజా (85) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, లండన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నలుగురు హిందూజా సోదరులలో గోపీచంద్ రెండోవారు. పెద్ద సోదరుడు శ్రీచంద్ హిందూజా 2023లో మరణించిన విషయం తెలిసిందే. వ్యాపార వర్గాల్లో 'జీపీ'గా సుపరిచితుడైన గోపీచంద్, 1950లో తమ కుటుంబ వ్యాపారంలో అడుగుపెట్టారు. అప్పట్లో ఇండో-మిడిల్ ఈస్ట్ మధ్య ఒక ట్రేడింగ్ కంపెనీగా ఉన్న హిందూజా గ్రూప్‌ను తన సోదరులతో కలిసి బహుళజాతి వ్యాపార సామ్రాజ్యంగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం హిందూజా గ్రూప్ ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, హెల్త్‌కేర్, రియల్ ఎస్టేట్, మీడియా వంటి 11 రంగాల్లో విస్తరించి ఉంది. అశోక్ లేలాండ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్ఎక్స్‌టీ డిజిటల్ వంటివి ఈ గ్రూప్‌లోని ప్రముఖ బ్రాండ్లు. ఇటీవలే 'సండే టైమ్స్ రిచ్ లిస్ట్' 2025 ఎడిషన్‌లో గోపీచంద్ హిందూజా కుటుంబాన్ని బ్రిటన్‌లో అత్యంత సంపన్న కుటుంబంగా ప్రకటించింది. వారి నికర ఆస్తి విలువ 32.3 బిలియన్ పౌండ్లుగా అంచనా వేసింది. అయితే, 2021లో హిందూజా కుటుంబంలో ఆస్తుల వివాదం లండన్ కోర్టు వరకు చేరింది. తమను నిధులు, నిర్ణయాల ప్రక్రియ నుంచి అంకుల్స్ దూరం పెడుతున్నారని శ్రీచంద్ హిందూజా కుమార్తెలు వినూ, షాను ఆరోపించారు. దీనికి గోపీచంద్, ప్రకాశ్, అశోక్ సోదరులు స్పందిస్తూ.. "అంతా అందరిదీ, ఏదీ ఎవరిదీ కాదు" అని 2013లో చేసుకున్న ఒప్పందాన్ని ప్రస్తావించారు. ఈ వివాదం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ముంబైలోని జై హింద్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన గోపీచంద్, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్, రిచ్‌మండ్ కాలేజీల నుంచి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు పారిశ్రామికవేత్తలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

**బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావం**

**బుధ, గురువారాల్లోనూ అక్కడక్కడ వర్ష సూచన**

**గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో నమోదైన వర్షపాతం**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా మంగళవారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇక బుధ, గురువారాల్లో సైతం రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ వెల్లడించింది.

# కొత్త పార్టీ ఏర్పాటు వార్తలను ఖండించిన కవిత



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ అంశంపై స్పందించారు. మార్చి-ఏప్రిల్‌లో కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారాన్ని కవిత ఖండించారు. అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమం ఏప్రిల్ 13న ముగుస్తుందని తెలిపారు. ఇది రాజకీయ ఎజెండా కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని సంస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని వివరించారు. ఈ నాలుగు నెలల పాటు ప్రజలతోనే ఉంటానని, పాత, కొత్త కార్యకర్తలు తమతో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారని కవిత పేర్కొన్నారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి పత్తి రైతుల సమస్యల కన్నా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీదే ఎక్కువ శ్రద్ధ ఉందని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపాను కారణంగా పత్తిలో తేమ శాతం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కవిత తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పత్తిలో తేమ శాతాన్ని 20-25 శాతం వరకు అనుమతించాలని కేంద్ర మంత్రిని కోరనున్నట్లు వెల్లడించారు. "జూబ్లీహిల్స్‌లో రైతులు ఉంటే మా కష్టాలు తీరేవి" అని రైతులు వాపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించి మాటలు చెప్పారే తప్ప, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కవిత ఆరోపించారు. ఈఎంఐల రూపంలో చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పట్టించుకోకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తలపెట్టిన బంద్‌కు తెలంగాణ జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## రియల్ ఎస్టేట్ దాహమే చేవెళ్ల దుర్ఘటనకు కారణం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన వెనుక రియల్ ఎస్టేట్ దాహం దాగి ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రజల ప్రాణాలను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టడం దారుణం" అని అన్నారు. 2016లో బీజాపూర్ జాతీయ రహదారిని అధికారికంగా ప్రకటించినప్పటికీ, భూసేకరణను ఉద్దేశపూర్వకంగా ఆపివేసిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రమాదానికి పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం రహదారి ప్రాజెక్టును వదిలేశారు. ఇప్పుడు అదే నిర్లక్ష్యం ప్రాణాలను బలితీసుకుంది" అని వ్యాఖ్యానించారు. నాడు బీఆర్ఎస్‌లో ఉన్న, ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న గడ్డం రంజిత్ రెడ్డి తన కంపెనీల ప్రయోజనాల కోసం రహదారి మార్గాన్ని మార్చారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అలైన్‌మెంట్ మార్పులు చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన అన్నారు. "భూసేకరణ చేయడంలో అప్పటి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వంద శాతం బాధ్యత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే" అని ఆయన స్పష్టం చేశారు. నాయకుల రియల్ ఎస్టేట్ దాహానికి సాధారణ ప్రజలే బలవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చివరిగా, "ప్రభుత్వాలు ప్రాజెక్టులను ప్రజల అవసరాలకోసం చేయాలి, లాభాల కోసం కాదు" అని ఎంపీ హితవు పలికారు.

### ఎన్డీయే గెలుపు ఖాయం

మాట్లాడారు. మహిళా కార్యకర్తల కృషిని ప్రశంసిస్తూ, ఎన్నికలలో వారి పాత్ర కీలకమని చెప్పారు. గత రెండు దశాబ్దాల్లో ఎప్పుడూ లేని స్థాయిలో ప్రజల మద్దతు లభిస్తోందని మోదీ అన్నారు. మహిళల పాల్గొనడం ఎక్కువగా కనిపిస్తోందని, ఇది పార్టీ విజయానికి సూచనగా భావిస్తున్నానని చెప్పారు. రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లను ఉద్దేశించి మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. "ఇద్దరు యువరాజులు రాష్ట్రమంతా తిరుగుతున్నా ప్రజలు విశ్వసించడం లేదు," అని అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన నాయకులు స్థానిక పండుగలను అవమానించారని ఆరోపించారు. బిహార్‌లోని పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు ఎన్డీయేను విశ్వసిస్తున్నారని మోదీ తెలిపారు. మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నామని, వారికి సురక్షిత వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఎన్డీయే పాలనలో ఆడబిడ్డల విద్య, ఉపాధి అవకాశాలు విస్తరించాయని మోదీ పేర్కొన్నారు. మహిళలు ఇప్పుడు స్వయం ఉపాధి సృష్టించి, ఇతరులకు కూడా ఉద్యోగాలు ఇస్తున్న స్థాయికి చేరుకున్నారని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు.. : ఆరుగురి మృతి!



ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైదరాబాద్ భవిష్యత్ కోసం బీజేపీకి ఓటెయ్యండి

ఎవరికివ్వాలో, టికెట్ ఎవరికివ్వాలో దారుసలాంలోనే నిర్ణయం అవుతోంది. ఈ పరిస్థితి మన రాష్ట్రానికి అవసరమా?" అని ప్రశ్నించారు. నాటి నుంచి మజ్లిస్ పార్టీ నగరంపై ఆధిపత్యం సాధించిందని, పాతబస్తీలో హిందువుల కాలనీలు తొలగించేందుకు బెదిరింపులు, దాడులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. "మతకల్లోలాలు రేపి ప్రజలను పంపించివేసిన ఘనత మజ్లిస్‌దే" అని విమర్శించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, మజ్లిస్ మద్దతు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని తెలిపారు. "ఈ రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం ఉంది. కేటీఆర్, రేవంత్‌లు ఒకే కుటుంబానికి చెందినవారిలా ప్రవర్తిస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల బంజారాహిల్స్‌లో ఉన్న పెద్దమ్మ గుడిని కూల్చిందని, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఖబరస్తాన్‌లకు భూములు కేటాయించిందని ఆరోపించారు. "ఇది మసీదు రాజకీయాలు, గూండాల పద్ధతి" అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మార్పు రావాలంటే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి. నగర అభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ఉండే బీజేపీ అభ్యర్థి లంకెల దీపక్‌రెడ్డిని గెలిపించండి" అని ఆయన పిలుపునిచ్చారు. రోడ్‌షోలో ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే లక్ష్మయ్య, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం

మారుతుంది. బీజేపీకి బీఆర్ఎస్ నిశ్శబ్ద భాగస్వామి" అని ఎద్దేవా చేశారు. 2007లో పీజేఆర్ కుటుంబానికి అన్యాయం చేసిన కేసీఆర్ ఇప్పుడు సెంటిమెంట్ పేరిట ఓట్లు అడగడం నాటకమని రేవంత్ వ్యాఖ్యానించారు. "రహమత్‌నగర్ చౌరస్తాలో కేటీఆర్ పీజేఆర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. "మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కి లేదు. సొంత చెల్లిని ఆస్తి వివాదంలో బయటకు పంపినవాడు మాగంటి సునీతకు మద్దతు ఇస్తాడా?" అని ప్రశ్నించారు. "ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి పథకాల రద్దు బీఆర్ఎస్ లక్ష్యం" అన్నారు. చివరగా, "జూబ్లీహిల్స్ పేదలకు నాలుగు వేల ఇళ్లు ఇవ్వడం నా బాధ్యత. ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం" అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సభలో మంత్రులు, పీసీసీ నాయకులు, పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది పాలనా? లేక దౌర్జన్య శాసనా?: కేటీఆర్

నిలిపివేసింది" అని ఆరోపించారు. ఫీజు బకాయిలను చెల్లించకుండా, విజిలెన్స్ దాడులతో కళాశాలలను బెదిరించడం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని అన్నారు. "విద్యపై దాడి చేయడం అభివృద్ధి వైపు తీసుకెళ్తుందా" అని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, రిటైర్ అయిన సిబ్బంది పైన కఠిన చర్యలు ప్రజా వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. "పీఆర్సీ లేదు, డీఏ పెంపు లేదు, జీతాల్లో కోతలు మాత్రమే. ఇది ప్రభుత్వ పాలనా లేదా రౌడీ ధోరణి?" అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సాధారణ పోటీ కాదని ఆయన అన్నారు. "బీఆర్ఎస్ నిర్మించిన అభివృద్ధి, కాంగ్రెస్ తెచ్చిన అస్తవ్యస్త మధ్య పోటీ ఇది. ప్రజలు ఈసారి వివేకంతో నిర్ణయం తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ శాంతి భద్రతలతో పాటు ఐటీ రంగం, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ అన్ని విభాగాలు ఎదిగాయని గుర్తుచేశారు. "కార్మికుడు నుంచి పూజారి వరకు ప్రతి వర్గం బాగుపడేలా మా ప్రభుత్వం కృషి చేసింది" అని చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, నిరుద్యోగులు ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. "420 వాగ్దానాలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదు. ఉచిత నీటి పథకం రద్దు చేశారు. పేదలపై ఒత్తిడి చూపే పాలన ఎప్పటికీ నిలవదు" అని వ్యాఖ్యానించారు. చివరిగా, "జూబ్లీహిల్స్ ఓటర్లు ఇచ్చే తీర్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి పాఠం చెబుతుంది. ప్రజలే అసలైన న్యాయనిర్ణేతలు" అని కేటీఆర్ అన్నారు.

## హైదరాబాద్‌లో కొత్త విదేశీ పెట్టుబడి కేంద్రం

ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసింది. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టే నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు. రాష్ట్రంలో పెట్టుబడులు చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని రేవంత్ తెలిపారు. హైదరాబాదును సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా మార్చాలనే ప్రయత్నం కొనసాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు జర్మన్ భాష నేర్చుకునే అవకాశాలు కల్పించేందుకు ఇక్కడే శిక్షకులను నియమించాలని ఆయన సూచించారు. జర్మన్ కంపెనీలు ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సీఎం కోరారు. సమావేశంలో డోయిచ్ బోర్స ప్రతినిధులు క్రిస్టోఫ్ బోమ్, అమిత్ దేశాయ్, అజిత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**అమెజాన్ ప్రతినిధులతో చర్చ**

అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS) ప్రతినిధులు కూడా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. రాష్ట్రంలో డేటా సెంటర్ విస్తరణ ప్రణాళికలపై చర్చ జరిగింది. పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## అజారుద్దీన్‌కి రెండు కీలక శాఖలు

హైదరాబాద్, నవంబర్ 4, 2025 : మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అజారుద్దీన్‌కి తెలంగాణ ప్రభుత్వం శాఖలను కేటాయించింది. ఆయనకు మైనార్టీ సంక్షేమం మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలు అప్పగించింది. అజారుద్దీన్ ఇటీవల, అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనకు ఏ శాఖలు ఇవ్వబోతున్నారన్నదానిపై రాజకీయ వర్గాల్లో చర్చ నడిచింది. ముఖ్యంగా హోంశాఖ ఆయనకు దక్కుతుందన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే చివరికి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను కేటాయించింది. ఈ నిర్ణయం ద్వారా హోంశాఖ ఊహాగానాలకు తెరపడింది. బీఆర్ఎస్ పాలన సమయంలో మైనార్టీ వర్గానికి ఉప ముఖ్యమంత్రి హోదా ఇచ్చిన నేపథ్యంతో, ప్రస్తుత మంత్రివర్గంలో కూడా సమతుల్యత కాపాడే ప్రయత్నం చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అజారుద్దీన్ తన కొత్త బాధ్యతల్లో మైనార్టీల అభివృద్ధి, పబ్లిక్ సంస్థల పునరుద్ధరణపై దృష్టి సారించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రేపటి నుండి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్

చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి)లను అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్లపై విచారణ జరగనుంది. స్పీకర్ ఇరువైపుల వాదనలు వింటారు. తొలుత పిటిషనర్లు, ఆ తర్వాత ప్రతివాదులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. రోజుకు ఇద్దరు చొప్పున విచారణ జరగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కెమెరాల సమక్షంలో విచారణ కొనసాగుతుంది. మొదటి దఫా విచారణ సెప్టెంబర్ 29, అక్టోబర్ 1, అక్టోబర్ 24 తేదీల్లో జరిగింది. ప్రకాశ గౌడ్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను విచారించారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో అనర్హత పిటిషన్లను విచారించడం ఇదే మొదటిసారి.

# సంపూర్ణ ఆరోగ్యంతో ఏదైనా సాధించగలం

- వైద్యులు చెరుకు శ్రీనివాస్
- దీపాంజలి
- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో చేర్యాల వెంకటసాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారు బుధవారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వెంకటసాయి హస్పాటల్ వైద్యులు సీహెచ్ శ్రీనివాస్- దీపాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎముకల, చర్మ తదితర వైద్యం శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ మేరకు వైద్యులు యం. శ్రీనివాస్ ఎంబిబిఎస్ ఎమ్మెస్ ఆర్తో, వైద్యులు ఎల్ సుష్మిత ఎంబిబిఎస్,ఎండి, డివిఎల్ చర్మవైద్య నిపుణులు బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రూ, 3500 వందల బియండి టెస్ట్ తో పాటు, షుగర్, బిపి టెస్టులు ఉచితంగా చేశారు. సుమారు 328 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాస్- దీపాంజలి మాట్లాడుతూ.. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ముందస్తుగా రోగనిర్ధారణ జరగడంతోపాటు జాగ్రత్తల గురించి వైద్యులు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి సర్జరీలు,అన్ని రకాల



ఇన్సూరెన్స్ పాలసీలు, ఆరోగ్యశ్రీలో చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలానే ఆరోగ్యం విషయంలో శరీరంలోని అన్ని భాగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని సూచించారు. వెంకటసాయి హాస్పిటల్ తరపున కొన్ని సంవత్సారాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సేవే భాగ్యం అని నమ్ముతూ వెంకటసాయి హాస్పత్రి వైద్య సేవలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వెంకటసాయి హాస్పటలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలోనే కాదు..ప్రజా సమస్యలు తీర్చడంలో కూడా ముందుంటాడు..

- వీరన్నపేట తాజా మాజీ ఎంపీటీసీ ఎలికట్టే శివ శంకర్ గౌడ్.

**మేకార్తి దినపత్రిక నవంబర్05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన ఎలికట్టే శివ శంకర్ గౌడ్ ప్రజా సమస్యలను తనదైన శైలిలో తీర్చుతూ అందరి మన్నలను పొందుతున్నాడు.వీరన్నపేట గ్రామంలో ఏ పేదింటి ఆడ బిడ్డ పెళ్లి అయిన తన వంతుగా పుస్తే మట్టెలు అందిస్తారు, ఈ విధంగా ఎంతో మంది పేద



ఆడబిడ్డలకు దేవుడు ఇచ్చిన సోదరుడిగా ఉంటూ వారి పెళ్ళికి అండగా నిలుస్తున్నాడు. అదే విధంగా వీరన్నపేట గ్రామంలో ఎవరు చనిపోయిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తాడు శివ శంకర్..భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటూ చనిపోయిన వారి కుటుంబానికి ఎన్నో రకాల పనులు చేస్తూ ఉంటాడు. వీరన్నపేట పాఠశాల లో కూడా విద్యార్థుల కు ప్యాడ్ లు, పెన్నులు అందించడమే కాకుండా, పాఠశాల కి తన స్వంత నిధులు సుమారుగా 60,000 రూపాయలతో ప్రవేశ ద్వారాన్ని నిర్మించాడు. ఈ శివ శంకర్..ఈ విధంగా భవిష్యత్తు తరాల భవిష్యత్తు కొరకు ఆలోచనతో పని చేస్తున్నాడు. గ్రామం అంతా స్వచ్ఛమైన నీరు తాగాలి అని సదుద్దేశంతో సుమారు 1,70,000 రూపాయలు ఖర్చు పెట్టీ గ్రామంలో ఉన్న ప్రతీ కుటుంబానికి 20 లీటర్ల వాటర్ క్యాను ను అందించాడు.ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామ ప్రజల అందరి ఆశీస్సులతో గ్రామానికి మరిన్ని సేవలు చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తుల ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# నా కొడుకుకు ప్రాణభిక్ష పెట్టండి

- ఆర్థిక సహాయం కోసం తల్లి ఎదురుచూపులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05 ముస్తాబాద్**
ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి - బాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు కలరు. కొడుకు విగ్నేష్, మహర్షి స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు. విగ్నేష్ కు రెండవసారి లివర్ ఆపరేషన్ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో జరుగును. ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతలను కోరుతుంది. ఈ దంపతులకు తల్లి, తండ్రి లేరు. బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఐడియా కంపెనీలో సిమ్స్ సేల్స్ చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం వీరిది. ఉండడానికి ఇల్లు కూడా లేదు. ఈ క్రమంలో కొడుకు విగ్నేష్ కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకింది. అప్పుడు వైద్యం కోసం, లివర్ సర్జరీ కోసం దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు. మళ్లీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆపరేషన్ కు 8 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అప్పుడు జరిగిన సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5 లక్షలు ఉందని మాధవి రోదిస్తూ తెలిపింది. విగ్నేష్ అనారోగ్యానికి గురికాక ముందు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగింది. బ్రతకడానికి కష్టంగా ఉండగా సొంత ఇంటి కల నిజమైందని సెల్ఫోన్ సిమ్ములు అమ్ముతూ హెూమ్ లోన్ ఈఎంఐ లు కట్టుకుంటున్నారు. ఈ క్రమంలో విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని దాతలను ఈ దంపతులు



వేడుకుంటున్నారు. మాధవి సెల్ ఫోన్ పే 9133934308 నెంబర్ కు నేరుగా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

# సంపూర్ణ ఆరోగ్యంతో ఏదైనా సాధించగలం

- వైద్యులు చెరుకు శ్రీనివాస్
- దీపాంజలి
- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో చేర్యాల వెంకటసాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారు బుధవారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వెంకటసాయి హస్పాటల్ వైద్యులు సీహెచ్ శ్రీనివాస్- దీపాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎముకల, చర్మ తదితర వైద్యం శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ మేరకు వైద్యులు యం. శ్రీనివాస్ ఎంబిబిఎస్ ఎమ్మెస్ ఆర్తో, వైద్యులు ఎల్ సుష్మిత ఎంబిబిఎస్,ఎండి, డివిఎల్ చర్మవైద్య నిపుణులు బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రూ, 3500 వందల బియండి టెస్ట్ తో పాటు, షుగర్, బిపి టెస్టులు ఉచితంగా చేశారు. సుమారు 328 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాస్- దీపాంజలి మాట్లాడుతూ.. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ మెగా వైద్య శిబిరం



నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ముందస్తుగా రోగనిర్ధారణ జరగడంతోపాటు జాగ్రత్తల గురించి వైద్యులు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి సర్జరీలు,అన్ని రకాల ఇన్సూరెన్స్ పాలసీలు, ఆరోగ్యశ్రీలో చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## గురునానక్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05 ప్రతినిధి**
గురు నానక్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ లో గురు నానక్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని గురు నానక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సర్వ మత సౌహార్దం, సేవాభావం, సమానత్వం వంటి విలువలను బోధించిన శ్రీ గురు నానక్ దేవ్ జీ ఉపదేశాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని,గురు నానక్ జీ బోధనలు సమాజం అభివృద్ధికి మార్గదర్శకాలు" అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



# 17న పెన్షనర్స్ ధర్నా..

- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించాలి.
- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగరావు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05,:**
రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖలో పనిచేసి రిటైర్మెంట్ అయిన పెన్షనర్స్ కు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ఇందిరాపార్క్ ధర్నాచౌక్లో భారీ ధర్నా చేపడుతున్నట్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వి నర్సింగరావు తెలిపారు. బుధవారం నల్లకుంట లోని అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షులు జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్లో ఉన్న డి.ఎ లు వెంటనే విడుదల చేయాలని, హెల్త్ స్కీమ్ పై సత్వరమే నిబంధనలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇంక్రిమెంట్లను మంజూరు చేస్తూ ఫంక్షనరీ బెనిఫిట్స్ కల్పించాలని పిఆర్సి రిపోర్ట్ పై ప్రభుత్వం సత్వరమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. పెన్షనర్ బెనిఫిట్స్ కోసం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఫెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాకు జిల్లాల నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రామ మనోహర్, నరసయ్య,ఇ నరసింహారెడ్డి, అబ్రహం తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# సత్యనిష్ఠ నెలకొనాలని సత్యనారాయణస్వామి వ్రతం

- అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త

**మేకార్తి దినపత్రిక నవంబర్05 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, అష్టలక్ష్మి పూజాలో విశేషమైన భక్తజనం మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు.కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన,కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీ రమాసమేతా సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలక పూజలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య దేశపతి రామచద్రం శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 41 మంది జంటలు పాల్గొన్నాయి.ఈ సందర్బంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ... సమాజంలో సత్యనిష్ట నెలకొనాలని సత్యనారాయణస్వామి సామూహిక వ్రతం చేపట్టినట్లు తెలిపారు. వేద మంత్రోచ్ఛణల మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, శ్రీ తులసి దామోదర కళ్యాణం తోపాటు సహస్ర దీపోత్సవం నిర్వహించగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజ కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు.



## రెండేళ్లలోనే హైదరాబాద్ ను మురికి కూపంగా మార్చిన ఘనత నీకే దక్కుతుంది రేవంత్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05 ప్రతినిధి**



స్వచ్ఛ సర్వేక్షణ్-లో హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వంచర్యలు చేపట్టి మెరుగైన ర్యాంకులను సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారిశుద్ధ్య నిర్వహణలో పూర్తి గాడిగా తప్పింది.. నగరాన్ని మురికి కూపంగా మార్చింది మున్సిపల్ శాఖను నీ దగ్గర పెట్టుకుని ఏం చేసినవ్ నగరానికి ? దమ్ముంటే సమాధానం చెప్పు

## మన సామాజిక వర్గంలో డాక్టర్ చింతల రాజేందర్ గౌడ్ అన్న మొదటి ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05 ప్రతినిధి**
బడుగు బలహీన వర్గాల్లో మొదటి ప్రొఫెషనల్ గాజువాటు కూడా.మా అన్నదమ్ములకు స్ఫూర్తి ప్రదాత.చిన్నప్పటి నుంచి కష్టాన్ని చూసిన వ్యక్తి.మేము కూడా చిన్నప్పటి నుంచి అన్న కష్టాన్ని చూసిన వ్యక్తులు. ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత.చదువును నమ్ముకుంటే ఎలా ఎదుగుతారు అన్నది అన్ననే స్ఫూర్తి.ఎంతోమంది కుటుంబ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు స్ఫూర్తి తీసుకొని అన్నలాగా గొప్పగా స్థిరపడాలని ఆశిస్తూ.అన్న ఎమ్మెస్సీ సర్జన్ కంప్లీట్ చేసుకున్నందుకు అభినందిస్తూ. తల్లిదండ్రుల దీవెనతో ఈ స్థాయికి అన్నఎదిగినందుకుసంతోషిస్తూ మీ తమ్ముడు సురేందర్ గౌడ్ తుపాకుల.



# ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటును.

- ఉన్నంత కమిటీ నియమకం కమిటీని రిపబ్లికన్ పార్టీ ఆఫ్
- ఇండియా (ఆర్.పి.ఐ) స్వాగతిస్తుంది.
- ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 05 కరీంనగర్




రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్. స్కాలర్షిప్ పథకాన్ని అవినీతి లేకుండా అమలు చేయాలని 15 మందితో ఉన్నంత స్థాయి కమిటీ నియమకాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) స్వాగతిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. ఎందరో విద్యార్థి సంఘాలు, విద్యార్థులు పోరాటం చేసి పలితం అని చదువుకు పేజ్ రీయింబర్స్ మెంట్స్. స్కాలర్షిప్ కోసం పోరాటం చేసిన ఫలితం విద్యార్థులకు వారికి దక్కల్సిన అవసరం ఉందని అన్నారు. కొన్ని కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కళాశాలలు పనిచేస్తున్నాయని వాటిపైన సీరియస్ గా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తొందరగా విచారణ చేపట్టాలని. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ . స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ ప్రతినిధి



1. సాయంత్రం 7 గంటలకు– షేక్ పేట్ డివిజన్ లో రోడ్ షో, కార్నర్ మీటింగ్.పారా మౌంట్ కాలనీ గేట్–3 నుంచి గేట్–2, గేట్–1 మీదుగా బృందావన్ కాలనీ వరకు రోడ్ షో ఎంఎస్ అకాడమీ వద్ద కార్నర్ మీటింగ్

2. రాత్రి 8 గంటలకు– యూసుఫ్ గూడ డివిజన్ వెంకటగిరి వాటర్ ట్యాంకు నుంచి కృష్ణా నగర్ బి బ్లాక్ మీదుగా యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వరకు రోడ్ షో..అనంతరం యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వద్ద కార్నర్ మీటింగ్.

## పేదింటి పెళ్లికి స్వచ్ఛంద సంస్థ సాయం

- హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 13000 రూ. ల పెళ్లి వస్తువులు అందచేత



మేకార్తి దినపత్రిక నవంబర్ 05
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి తిరుపతి రమ దంపతుల కుమార్తె వివాహం ఈ నెల 7 వ తేదీన జరగనుంది..వివాహం పేద కుటుంబంలో జరగనుంది అని తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఈరోజు ఆకునూరు గ్రామంలో వారి ఇంటికి 13000 రూపాయల విలువ గల పెళ్లి కి ఉపయోగపడే వస్తువులు, 50 కిలోల బియ్యం, ఇతరత్రా వస్తువులు అందచేశారు..ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ కి అమ్మాయి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు, గ్రామస్థులు ఏం డి అక్బర్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి కి



మేకార్తి దినపత్రిక నవంబర్ 05 ప్రతినిధి

సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు

# కళ్యాణ లక్ష్మి .షాది ముబా రక్ .సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- నిరుపేదలకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయి
- కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



:- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ మండల కార్యాలయం లో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అట్టి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే మడమతిప్పని తమ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని త్వరితగతిన అమలు చేసి తీరుతుంది అన్నారు. మండలంలోని 44మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా రూ,44 లక్షల రూ.5 వేల రూ 104 రూపాయల చెక్కులను అందజేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 16 లక్షల 56వేల 500 లా రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా మండలంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు కావున రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు నిరుపేదలు ముందుకు వచ్చి తమకు ఇల్లు కావాలంటే వెంటనే మంజూరు చేసి వారికి ఇంటి నిర్మాణ ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాలేని కృషి చేస్తుందన్నారు

## ములకలపల్లి మండలం లో రాష్టియా లోక్ దళ్.

- ఆధ్వర్యంలో జన చైతన్య రథయాత్ర

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



ములకలపల్లి మండలంలో ప్రచార రథంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తూ గ్రామ గ్రామాన రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రచారాన్ని నిర్వహిస్తున్న రాష్ట్రాయ లోక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్ దొర. ములకలపల్లి మండల అధ్యక్షులు వాడే రమేష్ కోంద్రు బాబురావు పెంటయ్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట బస్సు ప్రమాద బాధితులను జాగృతి పరామర్శ.

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



తిమ్మాపూర్ మండలం రేణికుంట వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన 15 మంది ప్రయాణికులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇటీవలి కాలంలో ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు పెరుగుతున్నాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడి ఇబ్బందులు పడుతున్నారు.కుటుంబంలో ఒకరు దూరమైతే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తోంది అన్నారు.ప్రభుత్వం ఆర్టీసీ డ్రైవర్లపై ఒత్తిడి తెచ్చి అదనపు డ్యూటీలు వేయడం, టార్గెట్లు విధించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రవాణా శాఖ మంత్రి మన జిల్లా నుంచే ఉన్నందున బాధితులను ఆదుకోవాలని గుంజపడుగు హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్, గల్లపల్లి రత్నాకర్, హస్నాబాద్ రాజ్ కుమార్, కొత్తూరి రఘు, దుర్శేట్టి లక్ష్మణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## చేపూర్ గ్రామంలో ఘనంగా భీమన్న దేవుని గదల ఊరేగింపు

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ఆదివాసి నాయకపోడ్ కులస్తులు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే వారి కుల దైవం భీమన్న దేవుని కళ్యాణం కార్తీక్ పౌర్ణమి రోజు నిర్వహిస్తారు, ఈరోజు భీమన్న దేవుని గదలను వదలను గ్రామ పురవీధులలో సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో ఊరేగింపు కార్యక్రమంలో నాయకపోడ్ కులస్తులు పాల్గొని దేవుని గదలను కులస్తుల ఇళ్లల్లోకి గదలను బాల్కొండ మండలంలో గల నాగపూర్ గ్రామ శివారులో ఉన్న గోదావరి నదిలో గదలను జలాభిషేకం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కులస్తులు వారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



మేకార్తి దినపత్రిక నవంబర్ 05

సంగెం: ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం సంగెం మండలంలోని బిక్కోజి నాయక్ తండా గ్రామంలో పరిశీలించారు. గ్రామ ప్రజలు, ఐటీడీఏ సంబంధిత అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించిన ఆయన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలంటూ అధికారులను ఆదేశించారు.

## రామన్నపేట, పోతారం పాఠశాలల్లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



మల్యాల మండలంలో రామన్నపేట. పోతారం గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన మల్యాల మండల విద్యాధికారి జయసింహ. బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ క్లాస్ చదివే సరస్వతీ పుత్రులందరికి సైకిళ్ల అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే మల్యాల మండలంలోని రామన్నపేట లో 35. పోతారం లో 18. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను మంగళవారం రోజున అందించడం జరిగిందని బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు.

## పి డి ఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల లోగో ఆవిష్కరించిన ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే




మేకార్తి దినపత్రిక నవంబర్ 05

డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో జరగబోయే పి డి ఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమెతో పాటు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ "చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న వరంగల్‌లో మహాసభలు జరగడం గర్వకారణం" అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు దూరమవుతోందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ క్షీణిస్తోందని విమర్శించారు. కార్పొరేట్ ప్రాధాన్యతతో ప్రభుత్వాలు విద్యారంగాన్ని ధ్వంసం చేస్తున్నాయన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మూసివేతకు గురవడం దానికి ఉదాహరణ అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 ద్వారా విద్యను పూర్తిగా ప్రైవేటు పరం చేయాలనే కుట్ర జరుగుతోందన్నారు. అలాగే పాఠ్యాంశాల్లో మూఢనమ్మకాలు, మతోన్మాదం చొప్పించడం ద్వారా విద్యార్థుల మెదళ్లను కలుషితం చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆందోళన

స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 05




రాష్ట్ర విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం బాల సముద్రం వద్ద వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తూ ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా 8,150 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో

# కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలకు చరమగీతం పాడి , బిజెపి పార్టీ ని గెలిపించండి...కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 05

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో కలిసి షేక్ పేట్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆప్యాయత పలంకరింపులతో ప్రజలు ఘనస్వాగతం పలకగా వారి సమస్యలు తెలుసుకుంటూ,కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలను వివరిస్తూ పాదయాత్ర సాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేస్తోంది.యువతకు ఉద్యోగాలు, గృహ నిర్మాణ హామీలు, మహిళలకు భద్రత వంటి అంశాల్లో పూర్తిగా వైఫల్యం చవిచూసింది. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే నడిచే కాంగ్రెస్ నాయకులను ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పాలి అని తెలిపారు.పన్నెండేళ్లుగా ఇరు పార్టీలను నమ్మి ప్రజలు ఓటు వేసినా, నాయకులు మాత్రమే సంపన్నులై సుఖంగా ఉన్నారని, కానీ జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలకు చరమగీతం పాడి, అభివృద్ధి చేయగలిగే మోదీ పాలనను జూబ్లీహిల్స్‌కు అందించేందుకు బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ,1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళు న్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది. అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే, ఈ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, షేక్ పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్, రాష్ట్ర నాయకులు వసంత కుమార్ యాదవ్, స్వామి గౌడ్,సురేందర్, అనిల్ గౌడ్, వరలక్ష్మి ధీరజ్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ సీనియర్ నాయకులు సంజీవ్,దయాకర్,అరుణ్ గౌడ్, సురేష్, శేఖర్,దుర్గా రామ్,శ్యామ్ యాదవ్,దినేష్ యాదవ్,విజయ్, రాఘవేంద్ర,స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మైనంపల్లి

- అమ్మవారి దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి
- పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి



మేకార్తి దినపత్రిక నవంబర్ 05

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం దండుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, ఆ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నల్లపోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహాలని ప్రతిష్టించుకొని పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, మనోరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తూప్రాన్ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్, తూప్రాన్ యూత్ ప్రెసిడెంట్ శశిభూషణ్ రెడ్డి, వర్గల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదుసు శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య, బిట్ల నవీన్, శ్రవణ్ రెడ్డి, మహబూబ్, పిట్ల కృష్ణ, ప్రభుదాస్, దండుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు జంగం లక్ష్మీనారాయణ, చంద్రం, కృష్ణ, జంగం రాజు, స్వామి, రాజు, వెంకటేష్, వంశీ, భాను, స్వామి జాని, ఎల్లెందర్, సంతోష్, ప్రవీణ్, మహేష్, వెంకటేష్, బొర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించిన

- మండల విద్యాధికారి సైదులు



మేకార్తి దినపత్రిక నవంబర్ 05

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను మండల విద్యాధికారి సైదులు గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సైదులు గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలందరూ మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయత వైపు పయనించాలని హేతుబద్ధంగా ఆలోచించాలని సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాల్ని తొలగించేలా చూడాలని తొలగించడానికి కృషి చేయాలని తెలియజేశారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కనకయ్య మాట్లాడుతూ సమాజం వెనుకబడడానికి కారణం విజ్ఞానం విస్తరించకపోవడమేనని , అటువంటి బాధ్యతాయుతమైన పనిని జనవిజ్ఞాన వేదిక సంపూర్ణంగా చేస్తుందని కితాబు ఇచ్చారు. జన విజ్ఞాన వేదిక బాధ్యులు మాట్లాడుతూ ఈనెల నవంబర్ 7న పాఠశాల స్థాయిలో అన్ని ఉన్నత పాఠశాలలో చెకుముకి సంబరాల పరీక్షను నిర్వహించాలని పాఠశాల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులను మండల స్థాయికి పరీక్షకు తీసుకొని రావాలని విద్యార్థులందరినీ భాగస్వామ్యు లు అయ్యేలా చూడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం , జిల్లా ఉపాధ్యక్షులు చేర్యాల రామచంద్రం, మండల కమిటీ సభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు



మేకార్తి దినపత్రిక నవంబర్ 05

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై యాయతి రాజు నేతృతంలో పోలీసు సిబ్బంది చర్యలు చేపట్టి ట్రాక్టర్లను సీజ్ చేశారు. పట్టుబడిన వాహనాలపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా అక్రమ మట్టి రవాణా పై కఠిన చర్యలు కొనసాగిస్తామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పైపు లీకేజీ మరమ్మత్తులు తక్షణమే పరిష్కరించిన పంచాయితీ కార్యదర్శి



మేకార్తి దినపత్రిక నవంబర్ 05

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యాలయం దగ్గర మెయిన్ పైపు లీకేజీ సమస్యను కార్యదర్శి బింగి రామకృష్ణ ఆధ్వర్యంలో సరిచేశారు. నీటి వృధా నివారణ చర్యలు తీసుకున్నారు. గ్రామస్తులు ఈ చర్యను ప్రశంసిస్తున్నారు. ఇలాంటి సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు పంచాయతీ అధికారులు కృషి చేస్తున్నారు. గ్రామ ప్రజలకు నిరంతర నీటి సరఫరా కొనసాగేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్న కార్యదర్శి బింగి రామకృష్ణ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# రహదారి కోసం వినతి పత్రం అందజేత

- విద్యాశక్తి బాలసభ సభ్యుల ఆధ్వర్యంలో



మేకార్తి దినపత్రిక నవంబర్ 05

మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ముప్పై మంది విద్యార్థులు విద్యాశక్తి బాలసభగా ఏర్పడి మంగళవారం తిమ్మంపేట పంచాయతీలో నిర్వహించినటువంటి ఆదికర్మ యోగి అభయాన్ గ్రామసభ లో వినతి పత్రం అందజేశారు. విద్యార్థులు నడిచేందుకు వీలుగా రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతూ ములకలపల్లి గుడిసెపాడు సిస్టర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యాశక్తి బాలసభ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా బాలసభ ప్రధానమంత్రి పోతుగంటి జయదీప్ మాట్లాడుతూ తిమ్మంపేట పాఠశాలలో చదువుతున్నటువంటి పుట్టతోగు గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిరోజు పాలవాగు చెరువు కట్టపై ప్రమాద భరితంగా రావాల్సిన పరిస్థితి ఉందని చెట్లు పిచ్చి రొట్ట ఏపుగా పెరగడంతో విషపురుగులు సంచరించే ప్రమాదం ఉందని గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు అణువుగా చెరువు కట్ట ను శుభ్రం చేయించాలి అని పంచాయతీ కార్యదర్శి రజిత కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జన చైతన్య రథయాత్ర

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



మండల కేంద్రంలో మంగళవారం రోజున రాష్టియ లోక్ దళ్ (ఆర్ఎల్ డి) ఆధ్వర్యంలో జన చైతన్య రథయాత్ర మండలంలో ప్రచార రథంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తూ గ్రామ గ్రామాన రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని, ప్రచారాన్ని నిర్వహిస్తున్న రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదకం ప్రసాద్ దొర అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాడే రమేష్, కోండ్రు బాబురావు, పెంటయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

# అడవి పందిని వేటాడిన వ్యక్తి అరెస్ట్

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



మండలం పరిధిలోని మామిళ్లగూడెం అడవిలో మంగళవారం వన్యప్రాణి వేట ఘటన వెలుగు చూసింది. ఉచ్చులు పెట్టి అడవిపందిని వేటాడి చంపిన ఒక వ్యక్తిని అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే. మామిళ్లగూడెం అటవీ ప్రాంతంలో ఓ ఆగంతకుడు ఉచ్చుల సహాయంతో అడవిపందిని వేటాడి చంపినట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. తక్షణమే స్పందించిన ములకలపల్లి అటవీ క్షేత్రాధికారి (రేంజర్) రవికిరణ్ ఘటనా స్థలానికి చేరుకుని, వేటగాడిని పట్టుకున్నారు. అనంతరం మృతి చెందిన అడవి పంది మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ములకలపల్లికి తరలించారు. అటవీ అధికారులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. వన్యప్రాణుల వేట చట్టరీత్యా నేరం అని, అడవి జంతువులకు హాని తలపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కిన్నెరసాని విద్యార్థి ఎంపిక

- గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 05



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ సెలక్షన్ పోటీలలో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల లో పదవ తరగతి చదువుచున్న విద్యార్ధి కే. హర్షిత్ తన ప్రతిభను చాటి అండర్-17 వయో విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, పి.ఇ.టి రాకేష్, పి.డి నాగార్జున, ఉపాధ్యాయులు విద్యార్థి హర్షత్ ను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు.

# పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర కీలకం

- జువైనల్ జస్టిస్ బోర్డు, సైబర్ క్రైమ్‌లపై ప్రత్యేక దిశానిర్దేశం
- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్




మేకార్తి దినపత్రిక నవంబర్ 05
పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడంలో పోక్సో చట్టం అమలు కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో మాట్లాడుతూ జడ్జి వెంకటేష్, విద్యార్థుల భద్రత, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. పోక్సో చట్టం, జువైనల్ జస్టిస్ చట్టం-2015 అంశాలపై అవగాహన కల్పిస్తూ, "నేరానికి పాల్పడినవారు 18 ఏళ్లలోపు పిల్లలైతే, వారిని పిల్లల స్నేహపూర్వక వాతావరణంలో విచారించాల్సిన బాధ్యత జువైనల్ జస్టిస్ బోర్డుపై ఉంటుంది. ఈ ప్రక్రియలో పాఠశాలలు తప్పనిసరిగా సహకరించాలి" అని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ క్రైమ్‌ల నియంత్రణలో పాఠశాలల పాత్ర కూడా అత్యంత ముఖ్యమని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా సైబర్ బెదిరింపులు, నకిలీ ప్రొఫైల్ మోసాలపై విద్యార్థులకు క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పిల్లలు భయపడకుండా ఫిర్యాదు చేయగల సౌకర్యం ఏర్పాటు చేయాలని, న్యాయ సహాయం అవసరమైతే టోల్‌ఫ్రీ నంబర్ 15100 ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. "ఉచిత న్యాయ సహాయం అందించడానికి మా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది" అని చెప్పారు. పిల్లల రక్షణలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సమానంగా భాగస్వాములు కావాలని, పేరెంట్స్ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, లీగల్ ఎయిడ్ డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు ఏ. కిరణ్ కుమార్, డీసీఇబి సెక్రటరీ భగవంతయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ మీలుకూరి శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, జి.ఇ.సి.ఓ కృపరాణి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, డి.యస్.ఓ జయపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# యువతలో సమాజ సేవే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

- డాక్టర్ జానీ నాయక్
- జాతీయ భావం పెరగాలి
- ప్రిన్సిపాల్ పావని కుమారి




మేకార్తి దినపత్రిక నవంబర్ 05
జనగామ జిల్లా ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో యశ్వంత్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో ఏడు రోజుల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి ప్రారంభించారు. యువతలో జాతీయ భావం పెంపొందించి సమాజ సేవలో భాగస్వామ్యం చేయడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని ఆమె తెలిపారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జానీ నాయక్ మాట్లాడుతూ వాలంటీర్లు మాదకద్రవ్యాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించి, "సే నో టూ ప్లాస్టిక్" కార్యక్రమాల్లో పాల్గొని ఆదర్శ పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరిపెల్ల రవి ప్రసాద్, డాక్టర్ వాస్కుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు దివాకర్ రెడ్డి, మొహమ్మద్ అబ్జల్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# దమ్ముంటే కర్ర నీ స్టాండ్ ప్రకటించు

- కాంగ్రెస్ నాయకుడు మూల వెంకట రవీందర్ రెడ్డి సవాల్

మేకార్తి దినపత్రిక నవంబర్ 05
కరీంనగర్ జిల్లా అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తన రాజకీయ వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రూరల్ మండలం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మూల వెంకట రవీందర్ రెడ్డి సవాల్ విసిరారు. కర్ర రాజశేఖర్‌తోపాటు ఆయన ప్యానెల్‌లోని డైరెక్టర్లు అందరూ కాంగ్రెస్ పార్టీకే చెందినవారేనా లేదా అనే అంశాన్ని ప్రెస్ మీట్ నిర్వహించి ప్రజల ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో మీడియాతో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, డైరెక్టర్ల బృందం మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లను కలిసి అభినందించిన తీరు ప్రశంసనీయమని తెలిపారు. మీనాక్షి నటరాజన్, పొన్నం ప్రభాకర్‌లను కలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ, అదే సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ నేతలతో కలవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నదని వ్యాఖ్యానించారు. కర్ర రాజశేఖర్‌కు నిజంగా కాంగ్రెస్‌పై నిబద్ధత ఉంటే, వెంటనే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, మేమంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్యానెల్ డైరెక్టర్లం అని స్పష్టం చేయాలి. లేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ నేతలతో మ్యాచ్ ఫిక్సింగ్ జరిపినట్లుగా భావించాల్సి వస్తుంది, అని రవీందర్ రెడ్డి హెచ్చరించారు. తమను తాము మేమే గెలిచాం, మేమే శక్తివంతులం అని విర్రవీగడం సరికాదని సూచించారు. కర్ర రాజశేఖర్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నట్లు కనిపిస్తే, కాంగ్రెస్ అధిష్ఠానం తక్షణమే జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.
అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పెద్దలు చైర్మన్ కర్ర రాజశేఖర్ వైఖరిపై సమగ్ర నివేదిక తీసుకుని ఆయన భవిష్యత్ రాజకీయ స్థానం స్పష్టతనిచ్చేలా చూడాలని రవీందర్ రెడ్డి సూచించారు. ప్రజల్లో గందరగోళం లేకుండా, కాంగ్రెస్ ప్రతిష్ఠ



దెబ్బతినకుండా ఉండాలంటే కర్ర రాజశేఖర్ తన రాజకీయ వైఖరిని తక్షణమే బహిర్గతం చేయాలని ఆయన అన్నారు.

# విద్యాసంస్థల యజమాన్యాలతో ప్రభుత్వం తక్షణ చర్చలు జరపాలి

- యుఎస్ఎఫ్ఐ




మేకార్తి దినపత్రిక నవంబర్ 05
రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాసంస్థల యజమాన్యాలతో చర్చలు జరిపి విద్యాసంస్థలు సజావుగా నడిచేలా చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంద గణేష్ డిమాండ్ చేశారు. శాతవాహన యూనివర్సిటీ గేటు వద్ద విద్యాసంస్థల బంద్‌కు మద్దతుగా పుస్తకాలను పట్టుకొని యుఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంద గణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, రాష్ట్రవ్యాప్తంగా రూ, 7,213 కోట్ల రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండటం సిగ్గుచేటు అని అన్నారు. విద్యార్థుల చదువుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. తక్షణమే రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లపు అభిలాష్, భూష, మనితేజ, హిమంత్, రాకేష్, ఉమామహేశ్వర్, శన్విత్, సూరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బహరేన్‌లో మృతి చెందిన శ్రీపాద నరేష్ అంత్యక్రియలకు ఏర్పాట్లు

- బహరేన్‌లోనే అంత్యక్రియలకు మృతుడి భార్య అఫిడవిట్ సమర్పణ
- సీఎం ప్రవాసీ ప్రజావాణి వద్ద కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ చొరవ



మేకార్తి దినపత్రిక నవంబర్ 05
జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలంకు చెందిన గల్ఫ్ కార్మికుడు శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందగా, ఆయన మృతదేహం ఇప్పటివరకు స్థానిక శవాగారంలోనే ఉంది. మృతదేహాన్ని భారత్‌కు రవాణా చేయడం సాధ్యం కాదని బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. దీంతో బహరేన్‌లోనే అంత్యక్రియలు జరపడానికి మృతుడి భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) అఫిడవిట్‌పై సంతకం చేసి, నిరభ్యంతర పత్రాన్ని సమర్పించారు. తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, మృతుడి సోదరుడు ఆనంద్‌తో కలిసి సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యాలయాన్ని సందర్శించారు. నోటరీ అఫిడవిట్‌ను ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డికి అందజేశారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం, బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి అక్కడే అంత్యక్రియలు జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్ళి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇక బహరేన్‌లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో కలిసి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరగేందుకు కృషి చేస్తున్నారు.

# జూనియర్ అడ్వకేట్స్ జీవితం నిరాశా నిస్పృహల్లో

మేకార్తి దినపత్రిక నవంబర్ 05
లీగల్ ఎడ్యుకేషన్పై రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఇటీవల కాలంలో ఆసక్తి చూపిస్తున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబిఏ, సీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు సైతం ఎల్ఎల్బీ చేయడానికి ముందుకు వస్తున్నారు. లా



సెట్ రాస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలిస్తే ఎల్.ఎల్.బి పై పెరుగుతున్న క్రేజీ ఇట్టే అర్థమవు తుంది. ప్రతి సంవత్సరం కనీసం ఆరు నుంచి ఏడు వేల మంది లా గ్రాడ్యుయేట్స్ యూనివర్సిటీల నుంచి కొత్తగా పట్టా పుచ్చుకుంటున్నారు. వీరంతా తెలంగాణ బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ చేసుకొని ప్రాక్టీస్ స్టార్ట్ స్టార్ట్ చేస్తున్నారు. అయితే వృత్తిపై ఎంతో మక్కువతో ఎల్ఎల్బీ పూర్తి చేసి ప్రాక్టీస్ ప్రారంభిస్తున్న జూనియర్ న్యాయవాదులకు అసలు సమస్యలు అప్పుడే మొదలవుతున్నాయి.. కేసుల ఫైలింగ్, అర్గ్యుమెంట్స్ తదితర లీగల్ ఇష్యూస్పై అవగాహన కోసం కోసం అడ్వకేట్స్ దగ్గర అనివార్యంగా జాయిన్ అవుతున్న జూనియర్లు ఎలాంటి వేతనం లేకుండానే పని చేస్తున్నారు.
శాలరీ ఇవ్వని సీనియర్లు..
సివిల్ ,క్రిమినల్ కేసులతో ఫీజుల రూపేణా నెలకు లక్షల రూపాయలు సంపాదించే సీనియర్ అడ్వకేట్స్ సైతం ఏళ్ల తరబడి తమ దగ్గర పనిచేస్తున్న జూనియర్లకు రోజువారీ పెట్రోల్ ఖర్చుల మేరకైనా డబ్బులు ఇవ్వడం లేదు. హైదరాబాద్లో మాత్రం మెజారిటీ సీనియర్ అడ్వకేట్స్ జూనియర్లకు వేతనాలు ఇస్తున్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్ పమేలా సత్పతి

మేకార్తి దినపత్రిక నవంబర్ 05
రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నవంబర్ 7న శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీసీపీ వెంకటరామిరెడ్డి, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని, బందోబస్తు ఏర్పాట్లలో సమయపాలనతో వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు, మెడికల్ టీం, 108, 104 అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని వైద్యశాఖకు ఆదేశించారు. అలాగే తాగునీరు,






శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లను మున్సిపల్ శాఖ తక్షణం పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా డయాస్, స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, సెక్యూరిటీ తదితర అంశాలను పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలో ఐడెంటిటీ కార్డులు కలిగిన వారినే లోపలికి అనుమతించాలని, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని సూచించారు. శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... నవంబర్ 7న ఉదయం 10 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బీ.జే. రావు కూడా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. అనంతరం గవర్నర్ ప్రసంగం, సెమినార్ హాల్ ప్రారంభోత్సవం ఉంటుందని వివరించారు. సమావేశంలో డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏసీపీలు, పోలీస్, విద్య, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంగా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**





గంజాయి వాడకం పట్టణాల నుంచి పల్లెలకు కూడా పాకింది. యువతనే లక్ష్యంగా చేసుకున్న విక్రయదారులు సిగరెట్లలో నింపి విక్రయించడం అనే నయా ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు. రైల్వే మార్గం, జాతీయ రహదారి 44 వంటి మార్గాలు ఉండడం వల్ల కామారెడ్డి గంజాయి విక్రయాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలుస్తోంది. పాన్ షాపులు, ఇతర కిరాణా షాపుల ద్వారా ఈ దందా గుట్టుగా సాగుతోంది. ముఖ్యంగా రెగ్యులర్ కస్టమర్లకే విక్రయిస్తున్నారు. గంజాయికి అలవాటు పడుతున్న యువత తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటుండగా, తల్లిదండ్రుల అజమాయిషీ లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. గంజాయి దందా జోరుగా సాగుతున్నా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి, ఈ అక్రమ వ్యాపారంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గతంలో పట్టణాలకే పరిమితమైన గంజాయి వాసన నేడు పల్లెలకు పాకింది. యువతనే టార్గెట్‌గా చేసుకున్న గంజాయి విక్రయదారులు నయా ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. గతంలో గంజాయి ప్యాకెట్లుగా చేసి విక్రయించే వ్యాపారులు ప్రస్తుతం సిగరెట్లలోని పొగాకును తీసివేసి అందులో గంజాయిని నింపి యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇతర మార్గాల్లో గంజాయిని విక్రయిస్తే దొరికిపోతున్నామనే భావనతో విక్రయదారులు నయా ట్రెండ్‌న

## "కామారెడ్డి పట్టణంలో అక్రమంగా దాచిన డిఫెన్స్ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు.




**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**

ఈ సందర్భంగా ఎక్సైజ్ సంపద కృష్ణ మాట్లాడుతూ.. వారి దగ్గర నుండి 17 మద్యం సీసాలను సీజ్ చేశారు. నిందితులు యాదగిరి, సుధాకర్?లను అదుపులోకి తీసుకున్నారు.డిఫెన్స్ మద్యం కలిగి ఉండటం చట్టరీత్యా నేరమన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై విక్రమ్, సిబ్బంది దేవ కుమార్, శ్రీరాగ, రమ, భాస్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు

# పురుగు మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో మహిళా ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తోట నాగమణి జీవితం పై మనస్థాపం చెంది పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. స్థానికులు వెంటనే అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మహిళ మృతి చెందింది. ఈ విషయం పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎంపీడీవో

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఎంపీడీవో అప్పారావు మంగళవారం ఆకస్మికంగా పాత రెడ్డి గూడెం, ఆసుపాక సహా ఐదు పంచాయితీలలో పర్యటించారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవసరమైతే దిద్దుబాట్లు చేయాలని సూచించారు. పారిశుధ్య పనులు వేగవంతం చేసి, పర్యావరణ సురక్షణ చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు.

# మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీలు ఎక్కడ...

- అన్నం తినలేక పోతున్నా విద్యార్థులు..
- టిఫిన్ బాక్స్ లే దర్శనమిస్తున్నాయి..

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీలు లేక,, విద్యార్థులకు మెనూ పాటించకుండా, సాంబారు పోయడంతో, తినలేక పోతున్న మంటూ విద్యార్థులు, ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకొని తింటున్న వైనం చోటుచేసుకుంది ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్తున్నప్పటికీ, విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందలేక ఇంటి నుండి దాదాపు 81 మంది విద్యార్థులకు గాను 20 మందే భోజనం చేస్తున్నారు మిగతా వారందరూ ఇంటినుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకొని తింటున్నారు,

**స్కూల్ బస్సు లేక విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది**

గంభీరావుపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు



బస్సులు సౌకర్యం లేక ఇంటికే పరిమితమై విద్యకు దూరమైతున్నారు వివరాలకు వెళ్తే గంభరావుపేట మండలం పీజీ డిగ్రీ కాలేజీ మోడల్ స్కూల్ చదువుతున్న విద్యార్థులు పాఠశాలలకు సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలలకు దూరమైతున్నారు. గత రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో లింగన్నపేట గంభీరావుపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై తాత్కాలికంగా పోసిన మట్టి రోడ్డు వాగు ఉధృతికి కొట్టుకపోవడంతో విద్యార్థులు బస్సుల సౌకర్యం లేక ఇబ్బంది పడుతూ సమయానికి పాఠశాలకు చేరుకోలేక ఇంటి వద్దనే ఉంటున్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**

సుజాతనగర్ : పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి ,ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ.అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని




దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి, అని అన్నారు.పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి: -పెగడపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లోక మల్లరెడ్డి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**

అకాల వర్షాలతో ఆరుగాలం శ్రమించి పండిన పంట నీటి పాలు అయిందని అన్నదాతను హరిగోశలు పెడుతున్న వర్షాలు, వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు లోక.మల్లారెడ్డి అన్నారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఐకెపి ఆధ్వర్యంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు జరిపిన కేంద్రాలను సందర్శించిన మల్ల రెడ్డి రైతులు పడుతున్న కష్టాలను చూడలేక కల్లాల బాట కొనుగోలు సెంటర్ల బాట పట్టినట్లు పెగడపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల తో పెగడపల్లి మండలంలోని ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరి గోసపడుతున్న స్థానిక మంత్రిగా ఉన్న అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ కి జూబ్లీహిల్స్ ఎలక్షన్ల మీదున్న శ్రద్ధ నియోజకవర్గ రైతుల పట్ల లేకపోవడం బాధాకరం అని మాట్లాడుతూ మండిపడ్డారు రైతులకు సరిపడా యూరియా మీరు అందించకుండా ఇబ్బందులు పడ్డ మా రైతులు అరకొర పండిన పంటలను అమ్ముదామని ఐకెపి సెంటర్లలో పోస్తే ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభించని



సెంటర్లు ఉన్నాయని విజ్ఞప్తి చేశారు

# ఎక్సేంజ్ సీఐ వేధింపులు..మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

- విచారణ చేపట్టి వివరాలు వెల్లడిస్తాం . జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య
- ఎక్స్చేంజ్ సీఐ వేధింపులు..మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**



కొత్తగూడెం: కొత్తగూడెంలో ఎక్సేంజ్ మహిళ సీఐ వేధింపుల కారణంగా మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో సంచలనం సృష్టిస్తుంది. మహిళలను వేధించడం చూసాము కానీ ఒక మహిళ అధికారి కిందిస్థాయి ఉద్యోగిని వేధించడం ఎక్సైజ్ కానిస్టేబుల్ అఖిల సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక శుక్రవారం ఇంట్లో టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం కుటుంబీకులతో సీఐ తనను అంటరానివారిగా చూస్తున్నారని, తనతో మాట్లాడిన లేదా తాను ఎవరితోనైనా మాట్లాడిన బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఆమె కుటుంబీకులు ధర్న చేపట్టారు. ఇదే విషయమై కొత్తగూడెం ఎక్స్చేంజ్ సూపర్డెంట్ జానయ్య అని వివరణ కోరగా ఈ సంఘటన మా దృష్టికి వచ్చిందని విచారణ చేపట్టి వివరాలు వెల్లడిస్తామని వారన్నారు.

# సంక్షేమ హాస్టల్లో సకల సౌకర్యాలు

- ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు స్వెటర్లు. బెడ్ షీట్లు పంపిణీ
- పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ .ఎంపీడీవో ఆనంద్ మేరీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యానభ్యాసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు వారికి కావలసిన దుస్తులను ఇతర వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది దీంతోపాటు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ ఎంపీడీవో ఆనంద్ మేరీ అట్టి హాస్టల్ విద్యార్థులకు స్విట్టర్లు బెడ్ షీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఇక్కడ ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా వారి ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించి రోగాల బారిన పడకుండా అట్టి హాస్టల్ వార్డెన్ దత్తు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు కావున గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చేర్పించి వారి పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు అంతేకాకుండా విద్యార్థులకు అనునిత్యం చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో సైతం ఇట్టి హాస్టల్ విద్యార్థులు ముందంజలో ఉండడం ఎంతగానో హర్షించదగ్గ విషయమని వారు అన్నారు

# గొప్ప మనసు చాటుకున్న అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 05**



నర్సంపేట పట్టణంలోని మహేశ్వర జూనియర్ కళాశాలలో ఆఫీస్ అసిస్టెంట్ గా పనిచేసిన వేణు ఇటీవల మరణించారు.తాము చదువుకున్న రోజుల్లో తమతో కలివిడిగా ఉంటూ, కళాశాలలో తమకు అన్ని రకాలుగా అందుబాటులో ఉన్న ఆఫీస్ అసిస్టెంట్ అకాల మరణం వారిని ఎంతగానో కలిచివేసింది.సుదూర ప్రాంతాల్లో ఎక్కడెక్కడో వారు స్థిరపడి ఉన్నా తమను ఓ తమ్ముడిగా భావించి కళాశాలలో ఎప్పటికప్పుడు తన సహాయ సహకారాలు అందించిన ఆయన కుటుంబానికి ఉడతాభక్తి సాయమనుకొని వారందరు ఏకమయ్యారు.2006 నుండి 2010 వరకు అదే కళాశాలలో పని చేసిన అధ్యాపకులు మరియు విద్యార్థులందరు కలిసి వేణు కుటుంబానికి తమ వంతు సాయం చేయాలని అందరూ ఏకమై 50వేల రూపాయలు పోగు చేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేసారు.



# ట్రాజెడీ క్వీన్ బయోపిక్‌లో

మహానటి సావిత్రి జీవితకథంతా సంఘర్షణే.. బాలీవుడ్ మహానటి మీనాకుమారి జీవితంలోనూ అంతటి సంఘర్షణ దాగుందన్న విషయం చాలామందికి తెలీదు. సావిత్రి కథలా మీనాకుమారి కథ కూడా విషాదాంతం. నక్షత్రమండలం నుంచి నేల రాలిన ధృవతారగా, ట్రాజెడీ క్వీన్‌గా మీనాకుమారిని అభివర్ణిస్తుంటారు ఉత్తరాది ప్రేక్షకులు. త్వరలోనే ఆమె కథ తెరకెక్కనున్నది. సిద్ధార్థ్ సి.మల్హోత్రా రూపొందించనున్న ఈ చిత్రానికి 'కమల్ ఔర్ మీనా' అనే పేరును కూడా ఖరారు చేశారు. ఇందులో మీనాకుమారిగా ఎవరు నటిస్తారు? అనే విషయంలో మాత్రం మొన్నటివరకూ స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు బాగా వినిపించింది. తర్వాత కియారా అద్వానీ పేరు వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా మాత్రం ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. అయితే.. తాజాగా ఈ విషయంపై నటి కైరా అద్వానీ క్లారిటీ ఇచ్చారు. 'కమల్ ఔర్ మీనా'లో తానే మీనాకుమారి పాత్ర పోషిస్తున్నట్టు ఆమె అధికారికంగా వెల్లడించారు. మీనాకుమార్ భర్త కమల్ పాత్ర ఎవరు పోషిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరమైన అంశం. స్టోరీతో సహా ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నది.

# కాలం తిరిగొస్తే?


'ప్రతి మనిషికి విధిరాత ఉంటుంది. ఏదో ఒక కారణంతోనే మనకు వ్యక్తులు పరిచయమవుతుంటారు. గత జన్మ రుణానుబంధం వల్లే ఇదంతా జరుగుతుంటుంది. భగవద్గీతలోని ఈ పాయింట్ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాం' అన్నారు దర్శకుడు, హీరో దేవన్. స్వీయ దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రం 'కృష్ణలీల' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవన్ చిత్ర విశేషాలు తెలియజేశారు. సినిమాలపై మక్కువతో తాను సాఫ్ట్‌వేర్‌రంగం నుంచి ఇండస్ట్రీకి వచ్చానని అన్నారు. 'మనిషి కాలాన్ని వెనక్కు తీసుకురాలేడు. దైవిక కారణంతో ఒకవేళ కాలం మళ్లీ తిరిగి వస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని ఈ సినిమాలో ఆసక్తికరంగా చూపించాం. ఇది ఆ భగవంతుడు ఆడించే ఆట కాబట్టి సినిమాకు 'కృష్ణలీల' అనే టైటిల్ పెట్టాం. కంటెంట్ పరంగా చాలా కొత్తగా ఉంటుందీ చిత్రం. ఈ సినిమా చూసిన తర్వాత సార్వజనీన ప్రేమ గొప్పతనం ఏమిటో అర్థమవుతుంది. మనతో పరిచయమున్న వ్యక్తులతో గొప్ప అనుబంధాన్ని ఫీలవుతాము. భీమ్స్ సిసిరోలియో సంగీతం ప్రత్యేకాకర్షణగా నిలుస్తుంది' అన్నారు.



# రవితేజతో మాస్‌గీతం



ఇటీవలే యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు హీరో రవితేజ. ప్రస్తుతం ఆయన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇందుకోసం ఓ ప్రత్యేకమైన సెట్‌ని తీర్చిదిద్దారు. నాయకానాయికలు రవితేజ, అషికా రంగనాథ్‌లపై ఈ గీతాన్ని తెరకెక్కిస్తున్నామని, శేఖర్ మాస్టర్ నృత్యరీతుల్ని సమకూర్చుతున్నారని, హుషారెత్తించే మాస్ నంబర్‌గా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. చాలా విరామం తర్వాత రవితేజ నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇదని, కుటుంబ భావోద్వేగాలు, వినోదం ప్రధానంగా మెప్పిస్తాయని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిషోర్ తిరుమల.



# అజిత్ వ్యాఖ్యలపై వివాదం


ప్రభుత్వాలు అందించే ఉచిత పథకాలను ఉద్దేశించి తమిళ అగ్రనటుడు అజిత్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ప్రజలకు సుపరిపాలన అందించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని, అయితే ప్రజలు మాత్రం వాటి నుంచి ఉచిత పథకాలను ఆశిస్తున్నారని అజిత్ వ్యాఖ్యానించారు. 'ప్రజల అవసరాలన్నింటినీ తీర్చేంత డబ్బు మన ప్రభుత్వాల వద్ద ఉందా? తమ అవసరాలను తీర్చాలని ప్రజలు ఆశించడంలో తప్పులేదు. కానీ ప్రతీది ప్రభుత్వమే సమకూర్చాలనుకోవడం సమంజసం కాదు' అని అజిత్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలపై సోషల్‌మీడియాలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దేశంలోని సామాన్యుల జీవితాలపై ఆయనకు ఏమాత్రం అవగాహన లేదని, అజిత్ సంపన్నవర్గ భావజాలంతో మాట్లాడారని పలువురు నెటిజన్లు కామెంట్ చేశారు. విద్య, వైద్యం, గృహవసతి వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడం ప్రభుత్వాల బాధ్యత అని, వాటిని అజిత్ చారిటీ అనుకుంటున్నారని, ఆయనకు పేద ప్రజల కష్టాలు తెలియవని కొందరు పోస్ట్‌లు పెట్టారు. కార్పొరేట్లకు, బడా పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్న ప్రభుత్వాలను ప్రశ్నించకుండా సమాజంలోని బలహీన వర్గాలకు మేలు చేసే ఉచిత పథకాలపై అజిత్ వ్యాఖ్యలు ఆక్షేపణీయమని నెటిజన్లు అభిప్రాయపడ్డారు.

# వెంటాడే థ్రిల్లర్



రాజ్ ధ్రువ ప్రధాన పాత్రలో నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'పీటర్'. సుకేష్ శెట్టి దర్శకుడు. రవి హిరేమత్, రాకేష్ హెగ్డే నిర్మాతలు. నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఆసక్తిని రేకెత్తించే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందినట్టు టీజర్ చెబుతున్నది. విజువల్స్, భయపెట్టేలా కెమెరా యాంగిల్స్, వెంటాడే నేపథ్య సంగీతం, కేరళ సంప్రదాయాలు, అందాలు ఈ టీజర్‌కి అదనపు ఆకర్షణ. జాన్వీ రాయల్, రవిక్షాశెట్టి, రామ్ నాదగౌడ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: గురుప్రసాద్ నార్నాడ్, సంగీతం: రిత్విక్ మురళీధర్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# ధనుష్‌తో తొలిసారి జోడీగా..



బాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకొని అపజయాల్ని చవిచూసిన అగ్ర కథానాయిక పూజాహెగ్డే ప్రస్తుతం దక్షిణాదిలో పూర్వ వైభవాన్ని సాధించే పనిలో ఉంది. ముఖ్యంగా తమిళ ఇండస్ట్రీపై ఈ భామ దృష్టి పెట్టింది. అక్కడ ఇప్పటికే భారీ చిత్రాలను అంగీకరించింది. వాటిలో దళపతి విజయ్ 'జననాయగన్', రాఘవ లారెన్స్ 'కాంచన-4' చిత్రాలున్నాయి. దుల్కర్ సల్మాన్ చిత్రంలో కూడా నాయికగా ఎంపికైంది. తాజాగా ఈ సొగసరికి మరో ప్రతిష్ఠాత్మక చిత్రంలో అవకాశం దక్కినట్లు తెలిసింది. 'అమరన్' చిత్రంతో దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి తన తదుపరి చిత్రాన్ని ధనుష్‌తో చేయబోతున్నారు. సామాజికాంశాలతో కూడిన హ్యూమన్ డ్రామా ఇదని సమాచారం. ఇందులో కథానాయికగా పూజాను ఎంపిక చేశారట. పర్‌ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర ఇదని, ఆమె కెరీర్‌కు కీలకమవుతుందని అంటున్నారు. ఆమె తొలిసారి ధనుష్‌తో కలిసి నటిస్తున్న చిత్రమిదే కావడం విశేషం. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com